క్లుప్తంగా

పోటీపరీక్షల పుస్తకాల వితరణ


లైబ్రేరియన్‌కు పుస్తకాలు అందజేస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ

బాడంగి: స్థానిక శాఖా గ్రంథాలయానికి ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ తన సొంత నిధులతో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను సమకూర్చారు. ఈపుస్తకాలను లైబ్రేరియన్ ఆర్. దుర్గాప్రసాద్‌కు మంగళవారం అందజేశారు. లైబ్రరీలో పోటీ పరీక్షలకు చదువుకుంటు న్న యువతతో మాట్లాడి, వారికి పలు సూచనలు చేశారు. లైబ్రరీలో ఇంటర్నెట్ సేవలు కూడా అందించడంపై లైబ్రేరియన్‌ను అభినందించారు.

సచివాలయ ఉద్యోగులకు సన్మానం


సచివాలయ ఉద్యోగులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

తెర్లాం: కూనాయవలస గ్రామ సచివాలయంలో పనిచేసి వేరే ప్రాంతానికి బదిలీ అయిన ఉద్యోగులను సర్పంచ్ బోడెల విజయబాబు, ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం సన్మా నించారు. ఈసందర్భంగా విజయబాబు, శ్రీనివాసరావు మాట్లాడుతూ అయిదేళ్లుగా గ్రామ సచివాలయంలో ఉద్యోగులు అందించి న సేవలు ప్రశంసనీయమన్నారు. బదిలీపై వెళ్లిన గ్రామాల్లో కూడా ఇదే విధంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నాయకులు కర్రి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్లకు దరఖాస్తులాహ్వానం

రేగిడి: స్థానిక ఉంగరాడమెట్ట వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులాహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.రఘురాం నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో సీట్లు ఖాళీ ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఆధార్‌కార్డుతో పాటు, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, తల్లి బ్యాంకు అకౌంట్ కాపీతో నేరుగా గురుకులంలో సంప్రదించాలని సూచించారు.

సీపీఐ జిల్లా కార్యదర్శిగా రమణ


ఒమ్మి రమణ

బొబ్బిలి: సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఒమ్మి రమణ మూడో సారి ఎన్నిక య్యారు. సీపీఐ జిల్లా మహాసభలను ఇటీవల బొబ్బిలిలో నిర్వహించిన సమయంలోనే రమణను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. పట్టణంలో మంగళవారం స్థానిక విలేకరులతో రమణ మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడేందుకు, ప్రజా వ్యతిరేక చర్యలను తిప్పికొట్టే పోరాటాలను చేపట్టేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని చెప్పారు.

ఉపాధ్యాయులకు సత్కారం


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈఓ ప్రసాదరావు, తదితరులు

రేగిడి: పెద్దశిర్లాం కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయుడు పోరావు చిన్నం నాయుడు, ఉపాధ్యాయిని బొత్స గౌరీశ్వరిని ఎంఈఓ ఎం.వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. హెచ్‌ఎం, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కె.శ్రీనివాసరావు, సీఆర్‌ఎంటీ ఎల్.ఆదినారాయణ, ఉపాధ్యాయులు వంజరాపు శ్రీనివాసరావు, కె.తాతన్నాయుడు, బి.సింహాచలం, ఎస్.పద్మ, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు


డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ఎస్ఐ షేక్ శంకర్

వంగర: మండలంలోని మడ్డువలస రహదారిపై పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్ఐ షేక్ శంకర్ మంగళవారం డ్రంక్‌అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. వాహన చోదకులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనచోదకులకు అపరాధ రుసుం విధించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కుండపోత లేదు..ఉక్కపోతే..!

- వేసవిని తలపిస్తున్న వర్షాకాలం
- కరుణ చూపని వరుణుడు
- ఎండిపోతున్న పంట పొలాలు
- ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు


సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురం వద్ద ఎండిపోతున్న వరిపంట


వర్షాలు లేక అంతకాపల్లి, పొగిరి, గుయ్యానవలస ప్రాంతాల మధ్య సాగుకు నోచుకోని


మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో నిర్మానుష్యంగా ఉన్న రాజాం-సంతకవిటి రహదారి

రాజాం: కుండపోత వర్షాలు కురవాల్సిన సమయంలో వేసవి కాలం కంటే ఎక్కువగా ఎండలు కాస్తున్నాయి. ఉష్ణోగ్రతలు వేసవిని తలపిస్తున్నాయి. ఈ ఏడాది ముందుగానే పలకరించిన వరుణుడు తర్వాత ఎడమొఖంపెట్టేశాడు. వరుణుడు కరుణలేక, భానుడి వేడి తాళలేక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండ తారెత్తిస్తూ ప్రజలను బయటకురానివ్వడంలేదు. పొలాల్లో కాస్తో కూస్తో పనులకు దిగే రైతులను సైతం నిలువనివ్వడంలేదు. వానలు కురవక వర్షాధారిత ప్రాంతాల్లో పంటపొలాలు బీడు భూములుగా దర్శనమిస్తున్నాయి. సాగునీటి కాలువలు, వర్షాధారిత ప్రాంతాల్లో ఇదివరకే వేసిన వరి, మొక్కజొన్న పంటలు ఎండుతున్నాయి. రైతన్నకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి.

ఎంతో వ్యత్యాసం

రాజాం నియోజకవర్గంలో రైతులు ఏటా ఖరీఫ్ సీజన్‌లో సగటున 52 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుంటారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 30 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, తదితర పంటలు సాగులో ఉన్నాయి. ఇందులో 90 శాతం మేర విస్తీర్ణం సాగునీటి కాలువల ఆధారంగా ఉన్నవే. చెరువుల కింద ఆయకట్టు భూములు, వర్షాధార భూముల్లో ఇంకా పంటలు వేయలేదు. పలుచోట్ల పంటలు వేసినప్పటికీ వాటికి రైతన్నలు నీటి తడులు అందించ లేకపోతున్నారు.

వేడి వేడిగా..

వాతావరణం వర్షాకాలం రాగానే చల్లబడాలి. ఈఏడాది అలా కాకుండా భిన్నంగా కనిపిస్తోంది. వేడి గాలులు వేయడం, ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో పనుల్లోకి వెళ్లిన రైతులు జ్వరాలు, చర్మ వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రయాణికులు సైతం ఎండ సమయంలో తమ ప్రయాణాలు చేయడంలేదు. సాయంత్రం సమయాల్లో మేఘాలు కనిపించనట్టే కనిపించి వేడిగాలులతో ఆగిపోతున్నాయి. ఎక్కడా చినుకుపడడంలేదు. వాతావరణశాఖ మాత్రం మూడు,నాలుగురోజులకోసారి తుఫాన్‌ల ప్రభావం ఉందని, భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తోంది. భారీ వర్షాల మాట పక్కన పెడితే మోస్తారు వర్షం కూడా కురవకపోవడంతో ఆరుతడి పంటలతో పాటు కూరగాయల సాగు పూర్తిగా నష్టాలబాటలో పడింది.

రైతులకు పెద్ద ఎదురుదెబ్బ



వర్షాలు కురిస్తేనే పంటలు బాగా పండుతాయి. మట్టి సారవంతంగా మారుతోంది. సాగునీటి కాలువలు ద్వారా వచ్చే నీటితో నాట్లు వేయడం, విత్తనాలు జల్లడం చేయగలం. ఈనీరు పంటలు ఏపుగా పెరిగేందుకు, ఆరోగ్యంగా పూతకు వచ్చేందుకు పనికిరాదు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితి రైతులకు పెద్ద ఎదురుదెబ్బగా కనిపిస్తోంది.

– గేదెల వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు, ఉనుకూరు, రేగిడి మండలం.

సాధారణం కంటే తక్కువ వర్షపాతం



గతంలో ఈ సమయానికి రాజాం ప్రాంతంలో 58 నుంచి 64 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యేది. ఈఏడాది పూర్తిగా పడిపోయిం ది. ఇప్పటికి 25 మిల్లీమీటర్లు కూడా నమోదుకాలేదు. నేలబావులు అడుగంటుతున్నాయి. సాగునీటి చెరువుల్లో నీరు లేదు. వర్షాలు కురవక పోగా వేడి వాతావరణంతో కూలీలు, రైతులు పనులు చేయలేని పరిస్థితి ఉంది. ఈ ఏడాది ముందు నుంచే రైతుకు చాలా గడ్డు పరిస్థితి కనిపిస్తోంది.

– వాకముల్ల చిన్నంనాయుడు, అంతకాపల్లి, రాజాం మండలం.

విద్యుత్ స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలి

- లేకుంటే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదు
- ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకుల హెచ్చరిక


బొబ్బిలి: ఈపీడీసీఎల్ ఈఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఐక్యవేదిక నాయకులు


రాజాం సిటీ: నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు

బొబ్బిలి: గతంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే వాటిని బయటకు లాగి బద్దలు కొట్టండని పిలుపునిచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రశ్నించారు. పేద,మధ్యతరగతి ప్రజలపై పెనుభారం పడుతున్నస్మార్ట్ విద్యుత్ మీటర్లు, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలంటూ గ్రామాలు, పట్టణాల్లో తిరిగి చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలతో పట్టణంలోని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం ఎదురుగా మంగళవారం ధర్నా చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదని హెచ్చరించా రు. సీఐటీయూ జిల్లా అధ్యక్షు డు పొట్నూరు శంకరరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఒప్పందం వల్ల 25 ఏళ్ల కాలంలో లక్షా 25 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కంపెనీపై టీడీపీ ఎన్నో ఆరోపణలు చేసిందని, కానీ వారి నుంచి ఎన్నికల బాండ్ల రూపంలో రూ.30 కోట్లు తీసుకుందన్నారు. ఇఫ్టూ జిల్లా నాయకుడు వెన్నెల వేణు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్ము నాయుడు, బీజేపీ నాయకులు బొత్స వెంకటనా యుడు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పుణ్యవతి, సీపీ ఐ పట్టణ అధ్యక్షుడు మునకాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రూఅప్ చార్జీలను రద్దుచేయాలి

రాజాం సిటీ: విద్యుత్ ట్రూఅప్ చార్జీలను రద్దుచేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని కార్మికసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం నిరసన తెలిపారు. కార్మిక సంఘాల నాయకుడు సీహెచ్.రామ్మూర్తి నా యుడు మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్లు ఎక్కడైనా ఏర్పాటు చేస్తే వాటిని బద్దలు కొట్టండని ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చారని...మరి ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్నది మోసం కాదా అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా టైమ్ ఆఫ్‌ది డే విధానం పేరుతో గంట గంటకూ రీడింగ్ తీయవచ్చునని, పగలు ఒకరేటు, రాత్రి ఒకరేటు, చలికాలం ఒకరేటు, వేసవికాలం ఒకరేటు, సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు మరొక రేటు ఉంటుందని తెలిపారు. ఈ విధంగా ప్రజలను దోచుకునేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యిందని ఆరోపించారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ బిల్లులతో సామాన్య ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, ఇది చాలదన్నట్టు ప్రజలపై మరో12,771 కోట్లు భారాన్ని మోపడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు తయారు చేయడం దారుణమన్నారు. తాము అధికారంలోకి వస్తే అయిదేళ్లు విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలను బాదడం మొదలు పెట్టారని దుయ్యబట్టారు.నాయకులు అనీల్‌కుమార్, లక్ష్మి,బాలరాజు, వైకుంఠ, వాసు, గురువులు, కృష్ణ, అచ్యుతరావు, శంకరరావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

వంగర: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వైద్యారోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి కలమటి ఈశ్వరరావు సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, దోమలు వృద్ధి చెందకుండా పాటించాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, తల్లిపాల ఆవశ్యకతను వివరించాలన్నారు. సీహెచ్ఓ నారాయణరావు పాల్గొన్నారు.

ప్రైవేటు కళాశాలలకు దీటుగా శిక్షణ


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈఓ తవిటినాయుడు

సంతకవిటి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం నుంచి ఐపీఈతో పాటు, ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు ప్రైవేట్ కళాశాలలకు దీటుగా శిక్షణ ఇవ్వనున్నట్లు డీఐఈఓ శివాల తవిటి నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డులతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.డీఐఈఓ వెంట ప్రిన్సిపాల్ జి.భవాని, అధ్యాపకులు ఉన్నారు.

ఆశా వర్కర్ల ఆందోళన


బొబ్బిలిరూరల్: ఆందోళన చేపడుతున్న ఆశా వర్కర్లు


సంతకవిటి: మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆశ వర్కర్‌లు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్

బొబ్బిలిరూరల్: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.శంకరరావు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని పిరిడి, పక్కి పీహె చ్‌సీల వద్ద ఆశా వర్కర్లు మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం వైద్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం గుర్తించడం లేదని విమర్శించారు. తక్షణమే వారిని కార్మికులుగా గుర్తించి కనీసవేతనం ఇవ్వాలని, డెత్,రిటైర్మెంట్ బెనిఫిట్‌లు అందించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించేందుకు, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈనెల 17న బొబ్బిలిలోని లోకబంధు రెసిడెన్సీలో ఆశా వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.రాధానారాయణమ్మ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సంతకవిటి: బొబ్బిలిలో ఈనెల 17న నిర్వహించనున్న ఆశా వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభలను ఆశా వర్కర్లంతా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ కోరారు. మండలంలోని మండవకురిటి పీహెచ్‌సీ ఆవ రణలో ఆశా వర్కర్లతో కలిసి మంగళవారం ఆందోళన చేశారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు జీతాలు, రిటర్మెంట్ వయస్సు పెంచాలని, చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూర్యెన్స్ వర్తింపజేయాలని కోరారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందాలకు అన్నింటికి జీఓలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంత రం జిల్లా మహా సభలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కమిటీ సభ్యులు ఆనంద్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ధనలక్ష్మి, రమణమ్మ, సంతోషి, గౌరమ్మ, సుగుణమ్మ, దేవి, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో అదనంగా 30 పోలింగ్ కేంద్రాలు


బొబ్బిలి: నియోజకవర్గంలో ఇప్పటివరకూ ఉన్న 264 పోలింగ్ కేంద్రాలకు మరో 30 అదనంగా పెరగనున్నాయి. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఏఈఆర్ఓ, ఆర్డీఓ జె.వి.ఎస్.ఎస్.రామమోహనరావు ఈ విషయాన్ని వెల్లడించారు. 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లున్న పోలింగ్ బూత్‌లను రెండుగా విడదీయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. దీంతో ఇప్పటికే ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై చర్చించామన్నారు. ఏయే చోట్ల పోలింగ్ బూత్‌లు పెరుగనున్నాయో వివరించారు. బొబ్బిలి పట్టణం, మండలంలో 25, రామభద్రపురంలో 5 పోలింగ్ కేంద్రాలు ఈసీ నిబంధనల మేరకు పెరిగే అవకాశముందన్నారు. పోలింగ్ కేంద్రాల జాబితాలను రాజకీయ పార్టీల నాయకులకు అంద జేశారు. ప్రస్తుతం ఈ కేంద్రాల విషయమై ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదించామని ఆర్డీఓ వివరిం చారు. తహసిల్దార్ ఎం.శ్రీను, ఎన్నికల ఉప తహసీల్దార్ బలివాడ గౌరీ శంకర్, పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


సంఘాలన్నీ బలోపేతం కావాలి

బాడంగి: మండలంలోని డ్వాక్రా సంఘాలన్నీ ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఏపీఎం రత్నకుమార్ అన్నారు.స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ భవనంలో మండల సమాఖ్య సమా వేశాన్ని సమాఖ్య అధ్యక్షురాలు యామలభారతి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, రుణాలతో గ్రామాల్లోని సంఘాలన్నీ కలిసి చిన్న చిన్న ఉత్పాదక యూనిట్లను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సంఘాల సభ్యులు తీసుకుంటున్న స్త్రీనిధి, బ్యాంకు రుణాలను సక్రమంగా చెల్లించేలా చూడాలని కోరారు. గ్రామైక్య సంఘాల అధ్యక్షులు,సీసీలు పాల్గొన్నారు.

జనసేనకు టీడీపీ కత్తెర

- ఏఎంసీ చైర్‌పర్సన్ పదవి జనసేనకు ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కు లాగేసుకున్న టీడీపీ
- గతంలో జనసేన కార్యకర్త పొగిరి కృష్ణవేణికి చైర్మన్ పదవి కేటాయింపు
- ఇప్పుడేమో టీడీపీ కార్యకర్త పార్వతికి అప్పగింత


రాజాం ఏఎంసీ చైర్ పర్సన్ పదవిని దక్కించుకున్న టీడీపీ కార్యకర్త గురవాన పార్వతి


గతంలో చైర్‌పర్సన్‌గా ప్రభుత్వం ప్రకటించిన జనసేన కార్యకర్త కృష్ణవేణి

రాజాం: కూటమిలో అంతర్గత పోరు తారాస్థాయికి చేరుతోంది. మూడు పార్టీలు నాది అధికారం అంటే నాది అధికారం అంటూ తన్నుకుంటున్నాయి. లోలోపల కత్తులు దూసుకుంటూ అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నాయి. చివరకు నామినేటెడ్ పదవులు సైతం ఒకరోజు ఒకరికి మరో రోజు మరొకరికి అన్న చందంగా మారిపోతున్నాయి. తాజాగా రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవి ఈ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి వెళ్లిపోయింది. దీంతో కూటమి పార్టీల్లోని అంతర్గత కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి.

నాలుగు నెలల క్రితం అలా..

సరిగ్గా నాలుగు నెలల క్రితం ఏప్రిల్ నెలలో రాజాం జనసేన పార్టీ నాయకులు పొగిరి సురేష్ కుమార్ భార్య కృష్ణవేణికి రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవిని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జనసేన పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై స్థానిక టీడీపీ నాయకులు అప్పట్లో భగ్గుమన్నారు. అత్యవసర సమావేశాలు నిర్వహించి, ఓటు బ్యాంకు లేని జనసేన పార్టీకి ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ పదవి ఇవ్వడమేమిటని అధిష్టానం నిర్ణయానికి వ్యతిరేఖంగా ప్రెస్‌మీట్ పెట్టి మరీ టీడీపీ నేతలు తమ వ్యతిరేకతను ప్రదర్శించారు. దీంతో చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకారం, బాధ్యతలు అప్పగించడంలో జాప్యం జరిగింది.

ఇంతలోనే ఇలా..

ఏఎంసీ చైర్‌పర్సన్ పీఠంపై అటు జనసేన, ఇటు టీడీపీ అంతర్గతంగా కుమ్ములాటలు ఆడుకుంటుండగా, మరో వైపు బీజేపీ నేతలు కూడా ఆ పదవి కోసం గట్టిగానే ప్రయత్నాలు చేశారు. చైర్‌పర్సన్ పదవి తమ పార్టీకి మార్చుతారని టీడీపీ, కాదు తమ పార్టీ వారికే ఇస్తారని బీజేపీ ప్రచారాలు చేసుకున్నాయి. చివరకు మంగళవారం 15 మంది డైరెక్టర్లతో పాటు అందులో ఒకరిని చైర్‌పర్సన్‌గా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనచేసి, ఆ వివరాలు రాజాం ఏఎంసీకి అందజేసింది. రాజాం మండలం గురవాం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత గురవాన నారాయణరావు భార్య పార్వతికి చైర్‌పర్సన్ పదవి దక్కింది. గతంలో జనసేన పార్టీ కార్యకర్త కృష్ణవేణికి కేటాయించిన ఈ పదవిని ఇప్పుడు టీడీపీకి మార్చడంపై స్థానికంగా రాజకీయం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ జనసేన విమర్శలు చేస్తుండగా, తమపార్టీ వారికే పదవి వచ్చిందని టీడీపీ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మా కోటా 30 శాతం ఇవ్వాల్సిందే

బొబ్బిలి: కూటమి ఒప్పందం ప్రకారం తమ పార్టీకి 30 శాతం పదవులను ఇవ్వాల్సిందేనని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిరడ అప్పలస్వామి ఎమ్మెల్యే బేబీ నాయనను ఉద్దేశించి అన్నారు. ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని స్థానిక ఏఎంసీలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ తమ పార్టీకి మొదట్లో అడిగితే మామూలు పదవులిచ్చారని, ఎమ్మెల్యే బేబీనాయనను గట్టిగా అడిగితే ఇప్పుడు రెండు ఏఎంసీ డైరెక్టర్ పదవులు ఇచ్చారన్నారు. దీనికి ఎమ్మెల్యే బేబీ నాయన స్పందిస్తూ గట్టిగా అనొద్దని, బీజేపీ వారికి ఒకటే ఇచ్చామని అనగా... మేం ఆగేది లేదు. ఇక మీతో పదవుల కోసం బొబ్బిలి యుద్ధమే అని అని జనసేన ఇన్‌చార్జి అనడంతో అంతా అవాక్కయ్యారు. ఏఎంసీ చైర్మన్‌గా తెర్లాంకు చెందిన వెంకటనాయుడు ఇతర సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

మోసానికి మారుపేరు చంద్రబాబు


రాజాం: చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న డాక్టర్ తలే రాజేష్


బొబ్బిలి: హామీలు అమలు చేయకుండా కూటమి చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తున్న శంబంగి, తదితరులు

మోసానికి మారుపేరు సీఎం చంద్రబాబునాయుడు అని వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్, బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే, ఆ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. రాజాం పట్టణంలోని మాదిగవీధి వార్డులో తలే రాజేష్, బొబ్బిలి పట్టణంలోని 16వ వార్డులో శంబంగి 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల హామీలు అమలు చేయకుండా చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. – రాజాం/బొబ్బిలి

మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ నిర్మలకుమారి

రాజాం: ఖరీఫ్ పంటల సాగులో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం ఏఓ పి. నిర్మల సూచించారు. మండలంలోని బొద్దాం, గార్రాజుచీపురుపల్లి గ్రామాల రైతు సేవా కేంద్రాల్లో రైతులకు పీఎంఆర్‌కేవీవై(ప్రధాన మంత్రి రాష్ట్ర కృషి వికాస్ యోజన)-2025 పథకం అమలులో భాగంగా మంగళవారం శిక్షణ నిర్వహించారు. వరి నారుమడి యాజమాన్యం, వరి పంటలో సమగ్ర సస్య రక్షణ తదితర అంశాలపై రైతులకు అధికారి నిర్మల పలు సూచనలు చేశారు. వరి నారు తీసే వారం రోజుల ముందు 5 సెంట్లు నారుమడికి 1.6 కిలోగ్రాముల కార్బోఫ్యూరేన్ 3జీ గుళికలు వేసుకోవాలని సూచించారు.నానో యూరియా, నానో డీఏపీ ఉపయోగాలు, అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి, పంటల బీమా, పచ్చిరొట్ట ఎరువుల ఆవశ్యకత, నవధాన్యాల ద్వారా భూమికి లభించే మేలు ,తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా వనరుల కేంద్రానికి చెందిన ఏఓ కె. గోవిందమ్మ, మండల వ్యవసాయశాఖ అధికారి సీహెచ్.రఘునాథ్, వ్యవసాయ అధికారులు ఎన్.శ్రీనివాసరావు, పొన్నాడ భీమేశ్వరరావు, సూర్యనారాయణ, ఏఈఓలు, వీపీఏలు, పాల్గొన్నారు.